ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
6
శనివారం
1 ఫిబ్రవరి 2025

# బెజ్జంకి పీఏసీఎస్‌లో గోల్డ్ లోన్ షురూ



**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు శరత్ రావు శుక్రవారం గోల్డ్ లోన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర బ్యాంకులతో పోలిస్తే అధికంగా, గ్రాముకు రూ.5,500 రుణం ఇస్తున్నట్టు తెలిపారు. మొదటి రోజే ఏడుగురు ఖాతాదారులకు మొత్తం రూ.14 లక్షల రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ రుణాలపై వడ్డీ రేటు 11% గా ఉంటుందని తెలిపారు. అదనంగా సంఘంలో లాకర్ సదుపాయం,వాహన రుణాలు కూడా అందుబాటులో ఉన్నాయని,వాహన విలువలో 75% వరకు రుణం ఇవ్వబడుతుందని ఆయన పేర్కొన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు బండి రమేష్,డైరెక్టర్లు సీత భూమయ్య, మచ్చ రాజేశం,బెజ్జంకి నరేష్ బాబు,సీఈఓ శ్రీనివాస్,అప్రైజర్ బోనాల రాజు,సంఘం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ క్షమాపణ చెప్పాలి



**ప్రజా నావ, బెజ్జూర్ :** ఆదివాసీ మహిళ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును సోనియాగాంధీ అవహేళన చేశారని, దీనిపై ఆమె బేషరతుగా ఆదివాసి ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని ఆదివాసీ కొలవార్ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు మేడి సతీష్‌డిమాండ్ చేశారు. శుక్రవారం బెజ్జూర్‌లోని ఆదివాసీ భవన్ ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి వ్యాఖ్యలు ఆదివాసి సమాజాన్ని కించపరిచినట్లే అని అన్నారు. ఆదివాసీలను చిన్నచూపు చూసి హేళన చేయడం తగదని వారు అన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడే పుల్లయ్య, మండల యువజన అధ్యక్షులు మనేపెల్లి వెంకటేష్, నాయిని మారుతి, మేకల గొంతు, మనేపెల్లి నరేష్, కొమురం భీం జిల్లా సహాయక కార్యదర్శి పోల్కా వెంకటేష్ మరియు ఆదివాసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల్లో పారిశుధ్య పనులు

**ప్రజా నావ, కరీంనగర్:** కరీంనగర్ నగరపాలక సంస్థ లో ఇటీవల నూతనంగా విలీనం చెందిన గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయి. శుక్రవారం అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, కొత్తపల్లి మున్సిపాలిటీ తో పాటు మల్కాపూర్, చింతకుంట, దుర్శెడ్, గోపాల్ పూర్, బొమ్మకల్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో రొడ్ల ను పరిసరాలు పరిశుభ్రం చేయించి, డ్రైనేజీల్లో సిల్టును తొలగించారు. అన్ని గ్రామాల్లో కార్మికులకు నగరపాలక సంస్థ కు చెందిన ఆఫ్రాన్స్ పంపిణీ చేశారు. ప్రతి రోజు కొత్తగా ఇచ్చిన ఆఫ్రాన్స్ ను వేస్కోని కార్మికులు పారిశుధ్య పనులు చేయాలని అసిస్టెంట్ కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## ఎస్టీ హోదా సాధించేవరకు
# మాలీలు విశ్రమించరు
### రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కూలే



**ప్రజా నావ, ఆదిలాబాద్ :** ఎస్టీ హోదా సాధించేవరకు మాలీలు విశ్రమించరని మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కూలే స్పష్టం చేశారు. శుక్రవారం పలువురు నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 24 ఏండ్లుగా ఆంధ్రాలో ఎస్టీలుగా ఉండి తెలంగాణలో బీసీలుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే వారసులైన మాలి కులస్తులకు సామాజిక న్యాయం లభించాలని, ఎస్టి హోదా కోసం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా గత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్రాన్ని ఒప్పించి మాలీలకు ఎస్టీ హోదా కల్పనకు సహకరించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతమున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలిలకు ఎస్టీ హోదా కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే వారసులకు సామాజిక న్యాయం అందించాలని కోరారు. అయితే ఫిబ్రవరి 10వ తేదీన హైదరాబాద్ కు వెళ్లి వారి ని కలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 9న అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గోకుల్ బెన్ క్విట్ హాల్ యాదవ సంఘభవనం లోమాలి సంఘ రాష్ట్ర, జిల్లా, యువజన, మహిళ కమిటీల ఎన్నికలు జరగనున్నాయని ఇందులో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సంఘ క్రియాశీల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంబన్న షిండే రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ గురునులే, రాష్ట్ర కోశాధికారి సతీష్ గురుణులే, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ్ ఉత్తమ్ వాడగురే, కార్యవర్గ సభ్యులు దీపక్ మొహర్లే, శ్రీను ఆచారి, అంబదాస్ శెండే నందకిషోర్ నాగోషే,మురళీధర్ న నాగోషే, గజానన్ మొహూర్లే,సంతోష్ చౌదరి, రామ్ కిషన్ షిండే శంకర్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయంలో ఘనంగా పదవి విరమణలు

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ అప్పాల భీమాశంకర శర్మ, ఆలయ పర్యవేక్షకులు బండారి తిరుపతిరావు, జూనియర్ అసిస్టెంట్ కాసర్ల లక్ష్మయ్య, వాచ్‌మెన్, హెల్పర్ రేగుల రవీందర్ ను శుక్రవారం ఆలయం సాంస్కృతిక కళామందిరంలో ఈవో కే వినోద్ రెడ్డి సన్మానించి, పదవీ విరమణ వీడ్కోలు ఘనంగా పలికారు. అనంతరం అర్చకులు వేద పండితులు వేదోక్త ఆశీర్వచనంతో పాటు లడ్డు ప్రసాదం,స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఉద్యోగుల సంఘం సభ్యులు,ఆలయ అధికారులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రావణ్,జయ కుమారి,ఏఈ రామకృష్ణ రావు,పర్యవేక్షకులు వరి నరసయ్య,గుండు నరసింహమూర్తి, పూజిత,శ్రీనివాస్ శర్మ,గోలి శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్,ఆలయ అర్చక బృందం,సిబ్బందిపాల్గొన్నారు.





## శివపార్వతుల కల్యాణానికి తరలిరండి

**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గరాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిలక్ స్టేడియం మైదానంలో నిర్వహించనున్న శివపార్వతుల కల్యాణానికి తరలిరావాలని నిర్వాహకులు కోరారు. బెల్లంపల్లి పట్టణం టేకులబస్తీ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహా శివరాత్రి రోజున ఉదయం 8గంటలకు హోమం ఉంటుందని, హోమంలో పాల్గొనే వారు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని సూచించారు. హోమం కోసం రూ.1016 చెల్లిస్తే, పూజ సామగ్రిని అందజేస్తారన్నారు. కార్యక్రమానికి పట్టణం, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై శివపార్వతుల ఆశీస్సులు పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో గెల్లి జయరాం, నగేష్, వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**ప్రజా నావ, ఆసిఫాబాద్ టౌన్ :** సామాజిక ఉద్యమకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోట్నాక భీమ్రావు స్మారక పార్కులో సమత భారత్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ , టిడిపి సీనియర్ నాయకుడు ఆత్మరామ్ , టీయూడబ్ల్యూజే ( ఐ జేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, సమత భారత ఐక్య వేదిక ప్రతినిధి డోంగ్రి ప్రవీణ్ కుమార్ , తెలంగాణ ఉద్యమ కారుడు, గాయకుడు ఎండి ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రజా

### • గద్దర్ కు పలువురి ఘన నివాళి

యుద్ధనౌక గద్దర్ సమాజంలో రుగ్మతలను నిర్మూలించడానికి ప్రజలను చైతన్యం చేసేందుకు తన పాటల ద్వారా కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడుతూ హక్కుల సాధనకై ఉద్యమించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్నారు. గద్దర్ ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారన్నారు. నేటి యువత గద్దర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రజలను చైతన్యం చేసేందుకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు ఇర్ఫాన్ కు సన్మానం

సామాజిక ఉద్యమకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు ఎండి ఇర్ఫాన్ ను శాలువతో సన్మానించారు. కళాకారుడిగా ప్రజలకు చైతన్యం చేసేందుకు కృషి చేయాలని ఎండి ఇర్ఫాన్ కు వక్తలు సూచించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎండి ఇర్ఫాన్ గాయకుడిగా కీలకపాత్ర పోషించాడని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి టీకానంద్ , గుడిసెల కార్తీక్ , సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రాజేందర్ , జై భీమ్ సేన అధ్యక్షుడు జాడి వినోద్ , గౌరవ అధ్యక్షుడు జాడీ అశోక్ , నాయకురాలు చాపిడి శ్రావణి , నాయకులు కాట్కార్ భీమ్రావు , ప్రశాంత్ , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

